క్లుప్తంగా

ఆలయానికి విరాళం


విరాళం అందజేస్తున్న దాతలు

జూలపల్లి: మండల కేంద్రంలోని శ్రీరావుల మల్లికార్జునస్వామి ఆలయ అభివృద్ధికి నేనున్న స్వచ్ఛంద సేవా సంస్థ నుంచి రూ.50వేల విరాళాన్ని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ అందజేశారు. యాదవుల కులదైవం మల్లికార్జున స్వామి ఆయంలో పలు అభివృద్ధి పనులకు సంఘ సభ్యుల వినతి మేరకు ఆలయంలో అభివృద్ధి పనులకు ఈ నిధులను వినయోగించుకోవాలని రఘువీర్‌సింగ్ కోరారు. ఓదెల మాజీ జెడ్పీటీసీ రాములుయాదవ్, మారం తిరుపతి, వెంకటరమణ, మెండె రాజయ్య, ఆవుల ఐలయ్య, మల్లేశం, పొలగాని సతీశ్, లింగయ్య, సురేందర్ ఉన్నారు.

అయ్యప్ప ఆలయానికి భూమిపూజ


హోమంలో పాల్గొన్న భక్తులు

సుల్తానాబాద్: పట్టణంలోని శాస్త్రినగర్‌లో అయ్యప్పస్వామి ఆలయం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ సర్పంచ్ సాయిరి పద్మ నిర్వహించారు. గురువారం వేద పండితుల మధ్య హోమం నిర్వహించి అయ్యప్ప ఆలయానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకంలో అసోసియేషన్ నాయకులు

జ్యోతినగర్: రామగుండం నియోజవర్గంలోని లారీ, టిప్పర్ యజమానుల జీవనోపాధికి రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఆపద్బాంధవుడుగా నిలిచాడని లారీ, టిప్పర్ అసోసియేషన్ల అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, రాజశేఖర్ అన్నారు. ఎన్టీపీసీ రామగుండం ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చిత్రపటానికి గురువారం క్షీరాభిషేకం చేశారు. దామోదర్‌రెడ్డి, చంద్రయ్య, ఫిరోజ్, తిరుపతి, రాజేందర్, అనిల్ పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి సమస్య రానివ్వొద్దు


కంపోస్ట్ తయారీ పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ నియాజ్

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలో ఉన్న కాలనీలకు వేసవిలో తాగునీటికి ఇబ్బందులు కలగకుండా సిబ్బందికి పలు సూచనలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ అన్నారు. పట్టణంలోని పలు కాలనీలకు పంపింగ్ చేసే మంచినీటి బావిని గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం కూరగాయల మార్కెట్‌ను పరిశీలించారు. కూరగాయల వ్యర్థాలతో కంపోస్ట్ ఎరువులుగా తయారు చేయాలని సిబ్బందికి సూచించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్, సిబ్బంది శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ లక్ష్మీపురంలో గురువారం ఎన్టీపీసీ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎన్టీపీసీ వైద్యులు డాక్టర్ భానుప్రసాద్, డాక్టర్ సాయి గణేశ్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి కందుల సతీశ్ మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ చొరవతో ప్రభావిత గ్రామాల్లో ఎన్టీపీసీ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బద్రి శంకర్, ఎన్టీపీసీ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదకర గుంతలు.. పట్టించుకోరేమి?



ధర్మారం: మండల కేంద్రంలోని రాష్ట్ర రహదారిపై గుంతలు పడి ప్రమాదకరంగా మారినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మండల కేంద్రంలో ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రైవేటు ఆసుపత్రి సమీపంలోని రాష్ట్ర రహదారిపై రోడ్డుపై గుంతలు పడ్డాయి. రోడ్డు చివరన గుంతలు ఉండటంతో వాహనదారులు గుంతలను తప్పించే ప్రయత్నంలో పూర్తిగా రోడ్డు దిగేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో రోడ్డుపక్కన ఉన్న వారిని ఢీకొనడం లేదా కిందపడిపోవటం జరుగుతోంది. ఈగుంతల కారణంగా ఇప్పటి వరకు అనేక ప్రమాదాలు జరిగినప్పటికీ సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే గుంతలు పూడ్చాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం


టాస్ వేస్తున్న ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్

రామగిరి: క్రీడల్లో గెలుపు, ఓటమి సహజమని, ఓటమితో కుంగిపోకుండా గెలుపు దిశగా ప్రయత్నాలు చేసినప్పుడే ఆటల్లో, జీవితంలో ఉన్నతస్థాయికి చేరుతారని మంథని జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ అన్నారు. కళాశాలలోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా ప్రాంగణంలో గురువారం బిజోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రికెటర్లను పరిచయం చేసుకుని టాస్ వేసి మ్యాచ్‌లను ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వివాదాలకు తావు లేకుండా క్రీడా స్ఫూర్తితో ఆడాలని సూచించారు. టోర్నమెంట్‌లో పాల్గొంటున్న జట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన 12 టీంలు పాల్గొనగా లీగ్ కం నాకౌట్ పద్ధతిలో పోటీలు నిర్వహిస్తున్నారు. ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లైబ్రరీ ఇన్‌చార్జి రమణ, పరిపాలనాధికారి సుమన్, ఏఈఈ ప్రభాకర్, కాంట్రాక్టర్ శ్రావణ్, పీడీ సునీల్ పాల్గొన్నారు.

సెమీఫైనల్‌లో మంథని జేఎన్టీయూ

మొదటిరోజు జరిగిన రెండు మ్యాచ్‌ల్లో మంథని జేఎన్టీయూ గెలిచి మొదటి సెమీఫైనల్ బెర్తు ఖరారు చేసుకుంది. ట్రినిటి పెద్దపల్లి జట్టుతో జరిగిన మ్యాచ్‌లో మంథని జేఎన్టీయూ జట్టు 10వికెట్ల తేడాతో గెలిచింది. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో కొత్తగూడెంకు చెందిన అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కళాశాలపై గెలిచింది.

మల్లికార్జునస్వామి జాతర విజయవంతం చేయండి


మాట్లాడుతున్న గోపు అయిలయ్యయాదవ్

రామగుండం: ముర్మూర్ గ్రామ శివారులో ఈనెల 9న నిర్వహించే శ్రీమల్లికార్జునస్వామి కల్యాణోత్సవం (గోపు కొమురయ్య) జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని జాతర కార్యనిర్వాహకుడు గోపు ఐలయ్యయాదవ్ కోరారు. జాతర నిర్వహణ ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 9న సాయంత్రం ముర్మూర్ నుంచి డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా భక్తుల బృందంతో జాతర ప్రాంగణానికి చేరుకొని దృష్టికుంభం, మైలలు తీయడం, రుద్రాభిషేకం, బియ్యం సుంకు, పెద్దపట్నం ఉంటుందన్నారు. ఉదయం గం.11.45 గంటలకు శ్రీమల్లికార్జునస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రెండోరోజు ఉదయం 4గంటలకు అగ్నిగుండ ప్రవేశం, 10గంటలకు ఎడ్లబండ్ల పోటీల నిర్వహణ ఉంటుందని తెలిపారు. పోటీ విజేతలకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ చేతుల మీదుగా బహుమతుల పంపిణీ, సాయంత్రం ఒగ్గు కథ కళాకారులతో ఒగ్గుకథ ప్రదర్శనతో జాతర ముగుస్తుందని వివరించారు. మాజీ సర్పంచులు సంకటి సుధాకర్, బాదరవేణి స్వామి, ఎలుక కొమురయ్యయాదవ్, గోపు వంశీయులు మల్లేశ్, అశోక్, సామల కొమురయ్య, గోనె రాజయ్య, గొడిసెల తిరుపతి, ఆవునూరి ప్రశాంత్, కోల ప్రశాంత్ ఉన్నారు.

ఎంపీ చిత్రపటానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఓదెల: కాజీపేట్ నుంచి బల్లార్షా రైల్వేసెక్షన్ల మధ్యలో రద్దయిన అజ్నీ ప్యాసింజర్ రైలు పునఃరుద్ధరణకు కృషి చేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ చిత్రపటాలకు ఓదెల రైల్వేస్టేషన్‌లో స్థానిక నాయకులు క్షీరాభిషేకం చేశారు. గురువారం అజ్నీ ప్యాసింజర్ రైలు ప్రారంభమైనందున ఓదెల, కొలనూర్, పొత్కపల్లి గ్రామాలకు చెందిన ప్రయాణికులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు అల్లం సతీశ్, పచ్చిమట్ల శ్రీనివాస్‌గౌడ్, పల్కల కరుణాకర్‌రెడ్డి, శ్రీమంతుల సదానందం, రమేశ్, తూడి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• జిల్లా పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఖరారు

పెద్దపల్లిరూరల్: జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం కార్యవర్గాన్ని గురువారం ఖరారు చేశారు. జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా నిశాంత్, ప్రధాన కార్యదర్శిగా మహేందర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా శరత్, భానుప్రసాద్, సాగర్‌రావు, శ్రావణ్, నరేశ్, మసియొద్దీన్, జాయింట్ సెక్రటరీలుగా తిరుపతి, మౌనిక, అంజలి, సత్యనారాయణరెడ్డి, సురేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజ్‌కుమార్, కోశాధికారిగా మారుతి, ప్రచార కార్యదర్శిగా సోనియా, సాంస్కృతిక కార్యదర్శిగా లలితతో పాటు కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. ఉమాపతిరెడ్డి, కృష్ణ అసోసియేట్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. నూతన కమిటీని జిల్లా టీఎస్‌జీవోల సంఘం అధ్యక్షుడు బొంకూరి శంకర్ సత్కరించారు.

• కాంట్రాక్ట్ కార్మికులు టోకెన్ సమ్మెకు దూరంగా ఉండండి

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం ఫర్టిలైజర్స్ కెమికల్ లిమిటెడ్ కర్మాగారంలో శుక్రవారం నిర్వహించనున్న టోకెన్ సమ్మెకు కాంట్రాక్టు కార్మికులు దూరంగా ఉండాలని ఆర్‌ఎఫ్‌సీఎల్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు నెలకంటి రాము పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. శుక్రవారం తలపెట్టిన టోకెన్ సమ్మెకు కార్మికులు దూరంగా ఉండాలన్నారు.

• ప్రెస్‌క్లబ్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

మంథని: మంథని డివిజన్ మీడియా ప్రెస్‌క్లబ్ కార్యవర్గాన్ని గురువారం ఫ్రెండ్స్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా జబ్బర్‌ఖాన్, బొల్లవరం విజయానందరావు, ప్రధాన కార్యదర్శిగా కొడారి మల్లేశ్‌యాదవ్, సహాయ కార్యదర్శులుగా మాదరబోయిన కిషన్, మాటేటి కుమార్, కోశాధికారిగా గడిపెల్లి అజయ్, కార్యవర్గ సభ్యులుగా మత్స్య శివప్రసాద్, గువ్వల రమేశ్, వెల్మరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం శ్రీనివాస్‌గౌడ్, కాటా వినయ్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు.

• 8 నుంచి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

సుల్తానాబాద్: పట్టణంలోని సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో 8 నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పల్ల మురళీధర్ తెలిపారు. ఈనెల 11న లక్ష్మీ హోమం, 12న రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి అధ్యయనోత్సవ యుక్త బ్రహ్మోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు హాజరై జయప్రదం చేయాలని పూజారి శ్రావణ్ కుమార్ కోరారు.

• ఆమె నేత్రాలు సజీవం

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలో నివాసం ఉంటున్న జాడి మీనా గురువారం గుండెపోటుతో మృతి చెందింది. కుటుంబ సభ్యులు ఆమె నేత్రాలను దానం చేయడానికి అంగీకరించగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐ టెక్నీషియన్ సతీశ్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాద్ ఎల్వీప్రసాద్ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యులు భర్త వెంకటేశ్, కుమారుడు మనోజ్, కోడలు హేమలత, కూతురు అశ్రితను సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ఫౌండేషన్ సభ్యులు మాజీ కార్పొరేటర్ కిషన్‌రెడ్డి అభినందించారు.

• ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం బొంతకుంటపల్లికి చెందిన జూపల్లి లింగారావు ఇటీవల మృతి చెందారు. కాగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ గురువారం రూ.6.72లక్షల విలువైన చెక్కును బాధిత కుటుంబానికి అందించారు. మాజీ ఎంపీపీ బాలాజీరావు, కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కంపెనీ ప్రతినిధులు బుచ్చరావు, సంపత్‌రావు, సాగర్‌రావు, అనిల్, శివ ఉన్నారు.

• నేడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ

జూలపల్లి: మండలంలోని కోనరావుపేటలో శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

• మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ముత్తారం: మహిళలు ఆర్థికంగా ఎదగాలని ముత్తారం ఎంపీడీవో సురేశ్ ఆకాంక్షించారు. ముత్తారం ఐకేపీ కార్యాలయంలో గురువారం జరిగిన మండల సమాఖ్య సమావేశంలో ఎంపీడీవో మాట్లాడారు. స్వశక్తి మహిళలకు ప్రభుత్వం అందజేస్తున్న రుణాలు వినియోగించుకోవాలని సూచించారు. మండల ప్రభుత్వ వైద్యుడు అమరేందర్‌రావు, ఐకేపీ ఏపీఎం పద్మ, రుద్రమ మండల సమాఖ్య అధ్యక్షురాలు గుర్రం మల్లేశ్వరి, ఎంఎస్ ప్రతినిధులు, వీవో ప్రతినిధులు, అధికారులు తిరుపతి, రాధిక, రాజ్యలక్ష్మి, కవిత పాల్గొన్నారు.

ఎన్నికలు ఏవైనా బీజేపీదే విజయం


సంబరాల్లో బీజేపీ నాయకులు

గోదావరిఖని: రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా బీజేపీ విజయం సాధిస్తుందని రామగుండం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి ధీమా వ్యక్తం చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించడంతో స్థానిక ప్రధాన చౌరస్తాలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి స్వీట్లు పంచి పెట్టారు. నాయకులు మేరుగు హనుమంత్‌గౌడ్, గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీశ్, కోడూరి రమేశ్, క్యాతం వెంకటరమణ, పంగ రవి, మామిడి వీరేశం, తోట కుమారస్వామి, అందె రాజకుమార్, మెరుగు శ్రీనివాస్, బూడిద రమేశ్, జక్కుల ప్రవీణ్, కుర్ర రాజేందర్, అంకర్ భరత్, భాషబోయిన వాసు, గంగరాజు, మాదారబోయిన రాకేశ్, సాయి పవన్, ఆకాష్, హర్ష, బియ్యాల మహేందర్, భాస్కర్, జక్కుల పద్మ, అపర్ణ, గడ్డం శ్వేతప్రియ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం సద్వినియోగం చేసుకోండి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి ప్రభావిత గ్రామమైన రామగిరి మండలం సింగిరెడ్డిపల్లిలో ఈనెల 8న ఆర్జీ–2 ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలని ఆర్జీ–2జీఎం వెంకటయ్య కోరారు. ఆర్జీ–2 వకీల్‌పల్లి గనికి సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా సింగరేణి ప్రభావిత గ్రామాల్లో ఉచితంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు జీఎం పేర్కొన్నారు.

యోగా టీచర్‌కు ప్రేరణ పురస్కారం

గోదావరిఖనిటౌన్: పట్టణానికి చెందిన యోగా టీచర్ అన్నపూర్ణకు హన్మకొండకు చెందిన వెనిశెట్టి జగదీశ్వరయ్య స్మారక సేవాసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జాతీయస్థాయి ప్రేరణ పురస్కారాన్ని సంస్థ అధ్యక్షుడు వెనిశెట్టి రవికుమార్ ప్రదానం చేశారు. అన్నపూర్ణ 20ఏళ్లుగా విద్యార్థులకు, యువతకు స్వచ్ఛందంగా యోగాలో శిక్షణ ఇస్తూ, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నారు. సదాశయ ఫౌండేషన్‌లో, లయన్స్ క్లబ్‌లో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నందుకు ఈ అవార్డును ఆమె ఆన్‌లైన్ ద్వారా గురువారం అందుకున్నారు. జాతీయస్థాయిలో మొత్తం 21మందిని ఎంపిక చేయగా జిల్లా నుంచి అన్నపూర్ణ ఎంపికపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఆటో ట్రాలీ కార్మికులకు చెత్త అప్పగించాలి


అవగాహన కల్పిస్తున్న అధికారులు

రామగుండం: ఇంట్లో వెలువడే చెత్తను తడి, పొడిగా విభజించి చెత్త ట్రాలీలకు అందజేయాలని డివిజన్ మున్సిపల్ సూపర్‌వైజర్ అడప సోమేశ్‌పటేల్ కోరారు. కార్పొరేషన్ ఒకటో డివిజన్‌లో గురువారం స్వచ్ఛ సర్వేక్షన్ నిర్వహించారు. మున్సిపల్ సూపర్‌వైజర్ మాట్లాడుతూ కాలనీలో ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి, పొడిగా వేర్వేరుగా అందజేయాలని, చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయడంతో దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా సోకే అవకాశం ఉందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు వినియోగించొద్దని సూచించారు. మున్సిపల్ చట్టం ప్రకారం చెత్త బయటపడేసిన వారికి జరిమానా విధిస్తామన్నారు. అధికారులు సతీశ్, సుధీర్, అవినాష్, రిసోర్స్ పర్సన్స్ రమాదేవి, రుక్సానా, స్థానిక డివిజన్ ప్రజలు హాజరయ్యారు.

విద్యుత్‌శాఖ అధికారుల పొలంబాట


పొలంబాటలో విద్యుత్ అధికారులు, రైతులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం రాఘవాపూర్‌లో గురువారం విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ పనుల కోసం వెళ్లే రైతులు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫ్యూజులు వేయడం లాంటి పనులు చేయొద్దని డీఈ రవి సూచించారు. మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని, తద్వారా లైన్‌లో లోడ్ తగ్గుతుందన్నారు. విద్యుత్ సమస్యలపై 1912 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. విద్యుత్ అధికారులు తిరుపతి, రాజ్‌కుమార్, కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.



సుల్తానాబాద్‌రూరల్: డబుల్ రోడ్లు వేసి ఏళ్లు గడుస్తున్నా సేఫ్టీ లైన్స్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుల్తానాబాద్ పట్టణం నుంచి నీరుకుల్ల, గట్టెపల్లి గ్రామాల వరకు డబుల్ రోడ్డు వేసిన ఆయా కాంట్రాక్టర్లు రోడ్డుపై ఇరువైపులా కంటిన్యూస్ వైట్ లైన్, బ్రోకెన్ వైట్ లైన్స్, ప్రమాద హెచ్చరిక బోర్డులు, కల్వర్టుల బోర్డులు, కిలోమీటర్ బోర్డులు ఏర్పాటు చేయలేదు. రోడ్లు నిర్మించి ఏళ్లు గడుస్తున్నప్పటికీ సేఫ్టీలైన్స్ వేయని కాంట్రాక్టర్లపై ఆర్‌అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికంగా విమర్శలు వినవస్తున్నాయి. రోడ్డు ప్రమాదాలు జరిగకముందే సేఫ్టీలైన్స్ ఏర్పాటు చేయాలని వాహనాదారులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

ఆర్జీ–2 ఏరియాలో క్వార్టర్ల కౌన్సెలింగ్


కౌన్సెలింగ్‌కు హాజరైన ఉద్యోగులు

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–2 ఏరియాలో గురువారం క్వార్టర్ల కౌన్సెలింగ్ నిర్వహించారు. యైటింక్లయిన్‌కాలనీ సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్జీ–2 ఏరియా, డీజీకే–11గని, ఓసీపీ–1లో ఇంత వరకు క్వార్టర్లు లేని ఉద్యోగులకు కౌన్సెలింగ్ చేపట్టారు. అలాగే ఇప్పటికే క్వార్టర్లు ఉన్న ఉద్యోగులకు చేంజ్ ఆఫ్ క్వార్టర్ కౌన్సెలింగ్ చేశారు. 565 మిగులు క్వార్టర్లకు గాను 233మంది దరఖాస్తు చేసుకోగా 127మంది హాజరయ్యారు. వీరిలో 108మంది ఉద్యోగులకు క్వార్టర్లను సీనియారిటీ ప్రకారం కేటాయించారు. ఇన్‌చార్జి ఎస్‌వోటూ జీఎం సంతోష్‌కుమార్, ఏఐటీయూసీ నాయకులు రవీందర్, పర్సనల్ డీజీఎం అనిల్‌కుమార్, ఈఈ ప్రతాపగిరి డీవైపీఎం వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

సేవాసమితి సభ్యులకు ఉచిత వైద్య పరీక్షలు


వైద్య పరీక్షల్లో పాల్గొన్న సేవాసమితి మహిళలు

గోదావరిఖని: సింగరేణి సేవాసమితి సభ్యులకు గురువారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. సింగరేణి వైద్యఆరోగ్య శాఖ ఏరియా ఆసుపత్రిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పరీక్షల క్యాంపు ఏర్పాటు చేశారు. రక్త నమూనా పరీక్షలు, మధుమేహం, బీపీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఏసీఎంవో కిరణ్‌రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడం ద్వారా మధుమేహ వ్యాధిని నివారించవచ్చన్నారు. డాక్టర్లు సింధూరి, విష్ణుమూర్తి, సాహితి, స్టాఫ్‌నర్స్‌లు ప్రమీల, అనురాధ, థెరిస్సా, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆటల పోటీలు


పోటీలు ప్రారంభిస్తున్న అధ్యక్షురాలు అలివేణి

రామగిరి: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ–3 డివిజన్‌లోని సెంటినరీకాలనీ సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో మహిళలకు ఆటల పోటీలను ఆర్జీ–3 సేవాసమితి అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి ప్రారంభించారు. కొన్నేళ్లుగా సింగరేణి సంస్థ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహిస్తోందన్నారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు మహిళా దినోత్సవంలో బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుర్రం శ్రీహరి, సంక్షేమాధికారి ప్రీతి, నిర్వాహకులు మహేందర్, నాగరాజు, సుధాకర్, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయంపై సంబరాలు


గోదావరిఖనిటౌన్: సంబరాల్లో న్యాయవాదులు


రామగిరి: వేడుకల్లో బీజేపీ నాయకులు


జూలపల్లి: పెద్దాపూర్‌లో..


సుల్తానాబాద్‌లో ర్యాలీ

గోదావరిఖనిటౌన్/జూలపల్లి/ధర్మారం/రామగిరి/సుల్తానాబాద్: ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు మల్క కొమురయ్య, అంజిరెడ్డి గెలుపొందిన సందర్భంగా గోదావరిఖని, జూలపల్లి, సుల్తానాబాద్, ధర్మారం, రామగిరి మండలాల్లో గురువారం సంబరాలు జరుపుకున్నారు. బీజేపీ నాయకులు ర్యాలీ నిర్వహించి టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ దేశప్రజలు బీజేపీ పాలన కోరుకుంటున్నారని అన్నారు.